Regd No. N. 43 / M. 3813

గోలకొండ కవులసంచిక
చందాదారులకు ౧ రూపాయి
మేలెజరు,
గోలకొండ పత్రిక
త్రూప్ బజారు,
హైదరాబాదు-దక్కను.

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు జాతీయపత్రిక

హైదరాబాద
నిరవాకులు
నిజాంరాష్ట్ర పరిపాలనము
వెల ౨ అణాలు
గోలకొండ బుక్ డిపో
త్రూపుబజారు,
హైదరాబాదు.

సంపుటము ౧౧

హైదరాబాదు - దక్కన్ ౧౫ ఫిబ్రవరి ౧౯౩౭.
శా.శ.౧౮౫౮ ఈశ్వరనామ సంవత్సర మాఘ శు॥౫ సోమవారము

సంచిక ౨౮

నిజామాబాదు హిందువుల హర్తాలు

వైశ్యులకు నిర్బంధ విద్యా ప్రధాన ఆవశ్యకత

వైశ్య సెంట్రల్ బ్యాంకు నేర్పరచవలెను

పల్లెటూరు వర్తకుల యిబ్బందులు తొలగవలెను

ఆర్యవైశ్య మహాసభాధ్యక్షుని అధ్యక్షోపన్యాసము

హైదరాబాదు: ఫిబ్రవరి ౧౪.

నేడు సమావేశమైన ఆర్య వైశ్య మహా సభకు అధ్యక్షత వహించుచు శ్రీ దండు వెంకటయ్య గుప్తగారు తమ వక్తృతలు గావున్న కొన్ని సందులకు, ప్రతిజాతియు నేడు అభివృద్ధినొందు ఉత్సాహముతో పాటుపడుచున్న ఈసమయమున నిజాంరాష్ట్ర ఆర్యవైశ్యమహాసభను సమావేశపరచి నిర్వహించినందులకు నిజాం రాష్ట్ర వైశ్యులకు కృతజ్ఞత తెలుపుచు ఇట్లుపన్యసించిరి:—

విద్య

మన రాష్ట్రములో జన సంఖ్యలో మూడు లక్షలకు పైబడియున్న వైశ్యులలో దాదాపు రెండు లక్షలకుమించి నిరక్షరాస్యులున్నారని తేలుచున్నది. మిగిలిన లక్షమందిలోకూడా సంతకము చేయుటమాత్రముననే విద్యవచ్చినవారిగా పరిగణింపబడినవారి సంఖ్యయే మిక్కుటముగ నున్నది. విద్యాశిక్షణలేకుండ్ర కేవలము వ్రేళ్లమీద మా... కావున వైశ్యసోదరులెల్లరు తమతమ బాలురకు నిర్బంధముగ సకాలమున విద్యాభ్యాస మొనరింపించి ఉన్నత విద్యావంతులుగ జేయుటెంతేని అవసరము. విద్యాభిలాషులగు మనవారెందరో తగినసహాయసంపత్తి లభింపక వాతాపులగుచున్నారు. పల్లెటూరి బాలురు పట్టణమునకు వచ్చుకొనుటకు కరువైనందున అట్టివారికిపట్టణ వైశ్యులు సర్వవిధముల సహాయపడవలసియున్నది. అట్టివిద్యార్థుల సౌకర్యార్థమై పట్టణములందు వసతిగృహములు నెలకొల్పవలెను. బీదలగు వైశ్యవిద్యార్థుల కవితవిద్యార్థివేతనము లిచ్చి సహాయ మొనర్పవలెను.

ఈ యిరువదవ శతాబ్దమునకూడ స్త్రీలకు చదువుచెప్పించుట అనవసరమని చెప్పవలసివచ్చిన మనము సిగ్గుపడవలెను. వైశ్యులు ప్రత్యేకము మహిళా పాఠశాలల పెట్టించవలెను అప్పటి తమబాలికలను బాలికా పాఠశాలలలో చది[illegible]

శ్రీ దండు వెంకటయ్య గుప్తగారు.

[illegible]

కచ్చి మసీదులో మహమ్మదీయులు గోవధ గావించుట

హిందువులు అసమ్మతి ప్రకటించుచు దుకాణములన్నియు మూసివేయుట

రెసిడెంటు హైదరీ గారలకు హిందూపౌరుల విజ్ఞప్తి

(గోలకొండ విలేఖరి)

నిజామాబాదు: ఫిబ్రవరి ౧౨

నిన్నటిదినము స్థానిక మహమ్మదీయులు గోవధ గావించిరను వార్త పట్టణమంతటను వ్యాపించుటచే హిందూప్రజలందు అసాధారణమైన సంచలనము, ఆందోళన కలిగినవి. పట్టణ హిందూ ప్రముఖులు జిల్లా రక్షకశాఖ మేనేజరు, తాలూక్దారుగారలకు, ఇతర ఉన్నతాధికారులకు సంకర్పించి హిందువుల హృదయములకు ఎట్టిబాధను కలుగచేయరాదని వారు మనవిచేసికొనుచున్నారు. ఈవిషయమును హైదరాబాదు ఉన్నతాధికారులకు తంతిమూలకముగా నివేదించుకొనవలయునని హిందూప్రముఖులు తలచుచున్నారు.

తరువాతవార్త

నిజామాబాదు: ఫిబ్రవరి ౧౨

కుడన నిజామాబాదు మహమ్మదీయులు కచ్చిమసీదులో గోవధ గావించినారు. హిందువులు ఈవార్తను తెలిసికొని అధికముగా పరితపించుచుండిరి. ఈ అవమానమునకు నైజాం మహమ్మదీయులు మసీదునుండి వెళ్లిపోయిరి కొందరు మహమ్మదీయులు హిందువులు ఘోషించుచుండ మరియొక ఆవును, వరికోలముతో సహా [illegible] కొనిపోవుచున్నారనియు తెలుపబడుచున్నది.

నేడు ప్రాతఃకాలము మూడు ఘటలనుండి మహమ్మదీయులు గోవధను గావించినందులకు అసమ్మతిని ప్రకటించుచు హిందువులు పట్టణమందంతటను సంపూర్ణ హర్తాళము ప్రకటించబడినది. మహబూబుగంజులో విఠల్ రంగారెడ్డిగారి దుకాణముతప్ప మిగత హిందూదుకాణములన్నియు మూయబడియున్నవి. హిందువుల భోజన, కాఫీ హోటళ్లు సిగరెటు, పాన్, బీడీ దుకాణములు మూయబడియున్నవి. సినిమా ప్రదర్శనమాత్రము జరుగుచున్నది. రెండవ ప్రదర్శనము జరుగదేమోయని ప్రజలు భావించుచున్నారు.

నేడు సాయంత్రము గౌ. రెసిడెంట్ గారికి ప్రధానమంత్రి సర్ అక్బర్ హైదరీగారికి, రక్షకశాఖాధ్యక్షునికి, ధర్మాదాయ శాఖాధ్యక్షునికి, మతశాఖాధ్యక్షునికి, శ్రీ నిజామత్ రావు గారికి దిగువ తంతి పంపబడినది:—

“నిజామాబాదులో ముసల్మానులు కచ్చి మసీదులో ఒక ఆవును చంపినారు. హిందువులు ఘోషించుచుండగా అమానుషము, పవిత్రమైనదియగు ఆవు దూరముగ తీసికొనిపోబడెను. కావున పోలీసు మేనేజరుగారికిని, తాలూక్దారుగారికి ఇతరులగు గొప్ప అధికారులకును తెలుపబడెను. కాని ప్రయోజనము లేకపోయెను. అందుచే ఇక్కడి హిందువులందరు ముసల్మానులు చేసిన ఈ అశాంతి అన్యాయముతో అంగీకరించి పరిష్కరించబడువరకు హర్తాలు చేయుచున్నారు. వెంటనే పరిష్కారముకొరకై ప్రార్థించుచున్నాము.”

సం. రఘువీరసింగు
ధర్మశాల, నిజామాబాదు

[illegible]

వివాహములు

[illegible]

స్త్రీ — సంఘము

[illegible]

పరిశ్రమలు

[illegible]

పల్లెటూర్ల యిబ్బందులు

[illegible]

ఆర్యవైశ్య మహాసభ

జయప్రదముగా ముగియుట

హైదరాబాదు ఫిబ్రవరి ౧

నిజాంరాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రథమ సమావేశము నేడురాత్రి జయప్రదముగా ముగిసినది. మహాసభ నాలుగు సమావేశములందు ఆర్థిక, సాంఘిక సంబంధములగు 3౧ తీర్మానములు అంగీకరింపబడినవి. బాల్య వివాహముల నుగూర్చిన తీర్మానము మహాసభయొక్క ప్రతినిధులలో విభేదములను కలిగించునవిగా ఉన్నందున ఉపసంహరించుకొనబడినది.

శ్రీ కర్రి వీరరాఘవ శాండోగారి బలప్రదర్శనములు, నేత్రావధానము మహాసభయందు జరిగినవి

ఆంధ్ర విశ్వ విద్యాలయము సమ్మె

విశాఖపట్టణము ఫిబ్రవరి ౧౨

ఆంధ్ర విశ్వవిద్యాలయ కామర్సుతరగతి విద్యార్థులు బి. కాం డిగ్రీలను బి. ఏ., బి. ఎస్సి, డిగ్రీలతో సమానముగా మదరాసు ప్రభుత్వము వారంగీకరించనందులకు అసమ్మతి ప్రకటించుచు గావించినసమ్మె ప్రధానమంత్రి రాజాజీ గారి ఆదేశము ననుసరించి మానివేయబడినది ప్రధాని విద్యార్థుల ఆశయమును సంతృప్తికరముగా పరిష్కరించెదమని తెలిపిరి.

[illegible]

నైజాంకాలేజియా, ఉస్మానియానా?

హైదరాబాదు పురపాలకసంఘచర్చ

ఉస్మానియావారిని త్రోసివేయుట

హైదరాబాదు, ఫిబ్రవరి. ౧౫

గతగురువారము సాయంకాలము అక్బర్ అలీఖాన్ గారి అధ్యక్షతన హైదరాబాదు పురపాలకసంఘ సమావేశము జరిగినపుడు పురపాలకసంఘపు కమీషనరు నియామకచర్చరాగా అది క్రమముగా నైజాంకాలేజివారిని నియోగించవలెనా లేక ఉస్మానియా కాలేజివారినా యను చర్చకుదిగెను,

ముసలీ తాత్కాలికముగ కమీషనరుగా నియోగించబడెను. కాని శాశ్వతముగా ఒకరిని కమీషనరుగా ఏర్పాటు చేయవలసివచ్చెను. అందుకు ఇద్దరు అభ్యర్థులుండిరి. ఒకరు హాసనలీగారు వారు పూర్వము నైజాం కాలేజి విద్యార్థులు, ఉస్మానియా యూనివర్సిటీ పదవులలో ఉండవలెనని కోరిన వారు.

చర్చమధ్యలో హాదీఅలీ గారు ఈసారి హైదరాబాదు సివిల్ సర్వీసుకు ఎంపికయైన నైజాంకాలేజి విద్యార్థులు ఒక్కరేనని ఉస్మానియా కాలేజీ వారిని గ్రహించినట్లుగా, పురపాలక సంఘము వారును చేయరాదాయని సూచించిరి.

ఓట్లు తీసికొనగా హాసనలీ గారికే ఈ ఉద్యోగము పోయెను!

[illegible]

గోలకొండపత్రిక
విడిప్రతుల
విక్రయ కేంద్రములు

హైదరాబాదు

1. గణపతిభవన్, ఆబిడురోడు.
2. గులాంకన్తగీర్ బుక్సెల్లర్స్, విక్టోరియాహోటల్.
3. భారతి వస్తుభాండార్, సుల్తాన్‌బజారు, చావుడి.
4. ఆంధ్ర శ్రీకంపెని, రాంకోటు.
5. కే.వి. వీరేశంగారు సుల్తాన్‌బజారు
6. కర్నాటక న్యూస్ ఏజన్సీ ఇసామియాబజారు

సికింద్రాబాదు

1. ఇ. నర్సింలు, న్యూస్ ఏజెంటు, 108 జేమ్సుస్ట్రీటు. —చీఫ్ ఏజంటు.
2. శ్రీరామా బుక్ డిపో మార్కెటుస్ట్రీటు.

ఆంధ్రుల రంగస్థలం ఎక్కడుంది?

ఊటుకూరు, సత్యనారాయణరావు

నాట్యకళా పరిషత్తు మూడుసంవత్సరముల క్రిందట స్థాపించి, నాలుగేండ్లుగా సభలు జరుపుచు ఆ ప్రదర్శనలంతా ఒక్కపరిషత్తుగా కూడితే నాట్యకళ ఉద్ధరిస్తారని అంతా ఆశించారు. భారతభూమిలోని ఏభాగంలో అభివృద్ధిచెందుతూన్న నాటకకళా సంస్కారానికీ, ఆంధ్రుల లగ్గిపోతనవిషయం ప్రకటించటానికి తగిన ప్రోత్సాహం ఏమీ లభించలేదు.

నటకులూ, నాట్యకళాభిరసికులూ, ఈపరిషత్తు కర్తవ్యశూన్యంగా సాగుతూ వున్నారు. పరిషత్తుల్లో భోజనాలు, గోష్ఠులు జరుగుతూనే వున్నై. కాని, పరిషత్తుయొక్క కర్తవ్యకృత్యం, ఎవ్వరూ చూడలేకనే పోతున్నారు. కవిత్వం — గానం — అభినయం — చిత్రకళ, ఒకదానితో ఒకటి రసస్థానమెరిగిన కలయికతో కదలి వచ్చి, కథాకాలం, పాత్రల జీవితాల్లోని ఆయా ఘట్టము కదిలిచూపించేది నాట్యకళ ఒక్కటే. సందేహంలేదు.

అట్టి నాట్యకళామూర్తి సాక్షాత్కారమును కాలేదు ఎవరికీ — కాని దూరంగా ఎక్కడో కదలిన పాదాల అలికిడివినటం వేరు కాని, ఆ మూర్తానికి నాట్యనివ్యాసాలన్నీ ప్రేక్షకులకు కన్నులకు ముద్రవేస్తున్నారొక్కరు — పాటవరకే వినిపించి భావంలో కరగిపోతూండే ఏదో శబ్దం, శాంతంగా విని గాయకుడైపోయే వాడొక్కడు — సృష్టియొక్క మూలమూలల గాలిస్తూ, తపస్సు, రసావేశం, లోతెరిగినవాడే అమృతభావుడొక్కడు, భావనాలోకాన్ని విహారంచేసేవాడూ ఆకళామూర్తి కనుపించకుండా తలిదేలని తేలదనడి సమాధిగతుడైనాడు. ఆతనికి కనుపించిందా ఆ కళామూర్తి నేత్రాలు. అహరో! అక్కల్లో ఎన్ని కొన్నాళ్లు! మానవ హృదయంయొక్క పొరలు! ఎన్ని జీవితాల శుభకా ప్రతిఘాతాలు!! — అదృశ్యానికి పరవశుడైనాడు. ఇవన్నీ మానిచప్పుడు! వానికి అంతుబలాటుపడింది. చిందులు తొక్కింది. అదంతా ఒక నాటకంక్రింద వ్రాసుకున్నాడు. అదే నాటకకవి.

ఇలాంటివారు మనలో లేకపోలేదు. ఉన్నారు లేనివారూ, కాని, ఆకళామూర్తియొక్క సంపూర్ణదృశ్యం చూపెడువారు లాగలేకేవాని పరిషత్తుయొక్క రథంసాగి రావాలెను. అందుకోసే ఈ వేదిక కళాభిజ్ఞులందు లంతా హాజరై చేసేగాని పరిషత్తుకు బలంరాదు. ఆంధ్రరాష్ట్రానికి మొత్తం సాధ్యతవహించిన ప్రోత్సాహంగా ఇవ్వరాదు అప్పాంతాలలో, మూలమూలల్లో నాట్యకళయొక్క సందేశాన్ని అయినా ప్రచారం చేయలేదు. ఈ రెండు సంవత్సరాలలో. ప్రతిజిల్లానుంచి నాటకరచయితలను, నటులను, కనీసం ఒకచోట చేర్చే సమహాయమైనా ఆలోచించలేదు.

ఎవరో పేరుగల నటకులు నాలుగుపాత నాటకాలాడి, అవస్థతో కాలక్షేపం చేసి తీర్మానాలు చేసి లేచిపోతున్నారు. ఇది అందరికీ తెలిసిపోయింది. ఉపన్యాసాలు వినాలంటే పరిషత్తుకు పోవలసిన పనేంలేదు. ఇది అసలు ఉపన్యాసాలవల్ల తేలేదీకాదు. అభినయకళయొక్క స్వరూపం ద్రశ్యరూపంగా ప్రదర్శించి ప్రచారానికి తేవలసింతే.

నాట్యకళ సాధించటానికి తగినకృషిచేస్తే సూత్రధారులు బయలుదేరాలి.

ఆకర్షణ కలవాటుపడిన సంఘాన్ని ఆంధ్రదేశమంతటిలోను ఒక్కదానిని పరిషత్తు సృష్టించగలిగితే చాలు, అంధ్రుల నాట్యకళా వైభవ్య జయస్తంభాలు దేశదేశాల ప్రతిష్ఠించి కన్నుటకు — ఆంధ్రు లేకళావేత్తలకు తీసిపోరని చాటుటకు ఇది యేవాటికైన పరిషత్తేదికనుండి బయలుదేరాలిసిన పనేగాని, ప్రత్యేకవ్యక్తులు సాధించగలిగినది కాదు.

నటకులంతా కంట్రాక్టరుల చేతి కీలుబొమ్మలైనారు. కవులు తమ నాటకాలన్నీ బుక్సెల్లరులకు అమ్ముకుంటున్నారు. ఈరెండు తెగలవారు ఆంధ్రనాటక కళను పీకనులిమి వధించి చేసి రక్తం కక్కేవరకు, సంధిసంధీ పొడిచి వేస్తున్నారన్న మాట. ప్రపంచంమీద నాట్యకళామూర్తియొక్క ఈ అభాసరూపము కనిపిస్తూవుంది. ఆంధ్రదేశానికి ఈవాదం చాలా దుర్దశకాలమనే విచారిస్తున్నారు రసికులంతా.

ఈతేడవలంతా ఎందుకంటే, అన్నివిధాల మననటకులకు కళాసైనువ్యం — కవులకు రచనాకౌశల్యం, ఉంచని నిశ్వాసం కలదు కాబట్టి.

మొన్నటిపరిషత్తులో కొందరు నటకులు, సరియైన నాటకకర్తలులేరని ఆక్షేపించారట. సరియైన నటకులుకూడా లేరని కొంతమంది కవులభిప్రాయపడినారట. ఈ రెండువాదాలు వినాభావాలే. ఇరువురూ ఎదుట తీర్చుకోవాటమే తప్ప శేషేమియు జరుగలేదు.

ఒక చిన్నప్రశ్న నటకులకు:— సరియైన నాటకాలు లేకపోతే వారాడుతూ పేరుతెచ్చుకుంటూన్న నాటకాలు నిజంగా నటకుల్లో ఒక్కరైన వ్రాసినవున్నవా?

కవులకుకూడా ఒక్కప్రశ్న —

నేటిలీ ఉత్తమనటులకు సమర్పించని కారణంచేత, ఎన్ని మంచి నాటకాల ప్రతులలోనకానికి అందుకాటులోనికి రావడం లేకపోతున్నదో అనుభవంలేదా?

పాపం. నటులసృష్టిలో కొన్ని ఆదర్శనాటకాలున్నయి, కాని కంట్రాక్టరులు వాటినాదించరు. డబ్బు ఇవ్వరు — విధిలేక నటకుల్ని తేపెలు కష్టపెట్టుకున్నారు కూడా కంట్రాక్టరుకు ప్రేక్షకులలో అభిరుచి ఏం తెలుసు? నాటకమంటే ఏమో ముందు తెలుసును గనుకనా? అది కేవలం వారి దృష్టిలో వ్యాపారం. ఆరేజీవనం. నటకులపేర్లు ప్రకటించి దేశాన్నంతా దర్శిదాణంచేసి వేస్తున్నారు. దేశమంతా అభిరుచి తిరోమునిగి కెన్ను లేకుండా పోతూండే నటకులపేర్లమూలం చూపించింది రంగస్థలం అనే లోకులలో కుప్రులు — వినోదం సంబరం లేకుండా, ఎవరికివారు చూపించే పర్యాప్రదర్శనచి పొమ్మంటున్నారు. ప్రేక్షకులు సిద్ధపర్యేకత్వం చూడటానికి రాలట్లేదని, అభాసమైపోయిందని గ్రహిస్తున్నారని, ఇంకా మన నటసోదరులు తెలుసుకోవటం కర్తవ్యం పడగిపుంది. రంగస్థలం అంటే అర్థంమార్చేసి వేస్తున్నారు.

రంగస్థలంఅంటే నాటకాలాడే అరుగు కాదు. ఉత్సాహకుతనకు రంగస్థలత ఆగములేని చోటు, సుశిక్షితులైన నటకులసంఘు మొక్క ప్రదర్శించినా వానిని నాటకరంగం అంటే గౌరవముంది.

కొంతమంది నటకులు సంఘాలుగా చేసుకొన్నారని వింటున్నాం. (ఇది కంట్రాక్టరలిచ్చు కోటానికి చేస్తున్నారు కొందరు) కొన్నారు మిత్రమండలివారు అవలంబిస్తూన్న ఉత్తమ ప్రదర్శనవిధానం, దేశముయొక్క అభిమానాన్ని అప్పుడే సాధించుకొన్నది. నటులు అప్పుడైన కళాసేవచేయడానికి అలాంటిసంఘాలు కొన్ని కార్యరూపంలో పెట్టుకలిపుంది. అప్పుడు నటకులు వదిలే నాటకాలనే మన కంట్రాక్టరులు కొంటారు. ఏం భయంలేదు. వాళ్లే నాటకమైతే చేసేం—?

ఆంధ్ర నాటకరంగం బాగుపడాలంటే మొదట కంట్రాక్టునాటకాలు అంతరించాలి. సంపూర్ణంగా బహిష్కరించవలెయాలి. ఇంకో అవమానకరమైన విషయం వ్రాయ మరచాను. ఈమధ్య ఒకకవి, తన నాటకాలాడుకునేందుకు కొంత సంవత్సరాలదాకా ఒక కంట్రాక్టరుకు నాటకాలనికంతే యిచ్చేటట్లు వ్రాసుకున్నాడట. ఆంధ్రదేశంలో ఇప్పుడెవరాడదలుచుకున్నా ముందు ఆకంట్రాక్టరుకో, కమీషన్ దారుకో అమ్మన్న ఆశ్రయించాలి వచ్చింది.

ఆకవిగారేదారు రచించిన నాటకాలు మొదటి ... తీర్మానించారు.

ఆత్మగౌరవంగల కవులకు ఇదెంత చాలా కష్టం కలిగిస్తూంది. పాపం ఈకంట్రాక్టరునకు కవులు నటకులకేలాడుకూడా అపేక్షనుకొని — ఈనాటకం కంట్రాక్టు ధీమాదీలోపం వ్రాసినట్టయింది చివరకు.

ఇది యథార్థంగా జరిగినదని మొదటిసాక్ష్యం కొరకు వారుపేరు వ్రాస్తున్నాను—

ఇంతేకాకుండా, ప్రతిఒక్క నాటకానికీ సూత్రధారులంతా ప్రత్యేకప్రత్యేకంగా తలావొక ఇవ్వమంటున్నారట. ఈయనకు వేషం కట్టడం రాదేమో పాపం! అనుకున్నాకూడా ఒకటిపెట్టుకుంటే కొంపేమీ మునగదు కదా!

ఆంధ్రనాటక కళాపరిషత్తును మారిద్వారా తాలూకాలలో శిక్షణాలు ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఈసౌకర్యంలో గాని పరిషత్తులో రచిస్తూన్న కొన్ని తీర్మానాలు అమలులోపెట్టటానికి ఆంధ్రదేశమంతా ఒక్కసారి సంచారంచేసి కళాసందేశం అందించటానికి, కొంతమంది కళాభిమానులు నిర్ణయించుకున్నారు. పరిషత్తసభ్యులు కార్యదర్శులు అన్నివిధాల తగిన సహాయం చేస్తారని విశ్వసిస్తున్నాం.

కంట్రాక్టు నాటకాలను సంపూర్ణంగా బహిష్కరిస్తే సరేదప్పు, దేశంలో నాసభత్తైన కళవలయ్యేదుటకు వీలులేదు. ఈవిషయంలో తీవ్రాందోళన ప్రారంభం చేయాలని ప్రయత్నిస్తూన్న మాసంకల్పాన్ని రసికులైన నాట్యకళాభిమానులంతా ఆశీర్వదిస్తారని తలుస్తాము.

ఆంధ్రుల రంగస్థలమెక్కడ వున్నదో చూపెట్టుటకు కళాభిమానులంతా తోడ్పడవలసిన తరుణం ఆసన్నమైనదని మనవి చేస్తున్నాను.

పిల్లపుడితేకాని పెళ్లికాదు

ఆర్. శ్రీరామమూర్తి బి.ఏ.

కొన్నికొన్ని దేశాల్లో కొన్నికొన్ని వింతైన ఆచారాలు వుంటూ వుంటాయి, ఒకానొక ఆచారానికి అలవాటు పడివున్నవారికి దానికి భిన్నమైన ఆచారం కనిపించినా, వినిపించినా ఆశ్చర్యంగా, ఒక్కొక్కప్పుడు అసహ్యంగా వుంటూవుంది.

గర్భధారణ వినతర్వాతనే వివాహం

మనదేశంలో మంగళసూత్రధారణ అయితే చాలు ... కాని కొన్ని దేశాల్లో పెళ్లి నిశ్చయమైన ... మైనపెళ్లి తంతు అంతా నడిచినా ఆపెళ్లి పూర్తి అయినట్లు పరిగణించబడదు. వధువు కడుపుతో ఉన్న లక్షణాలు బాగా కనిపించేనా కనిపించాలి, లేదా పిల్ల పుట్టనేనా పుట్టాలి అంతవరకు ఆపెళ్లికి సంబంధించిన కార్యకలాపం పూర్తి అయిందని అనుకోటానికి వీలులేదు. కొన్నిచోట్ల స్త్రీపురుషులు కలిసివుండి స్త్రీకి గర్భధారణ అయినతర్వాతనే వివాహం జరుగుతుంది. కొన్ని నిదర్శనాలు పరికిద్దాము.

వధువుతల్లిఐతేకాని పూర్తికాదు

తూర్పు గ్రీన్‌లాండు దేశస్థులలోనూ, పూర్వ జీయన్లలోనూ వధువు తల్లిఅయితేకాని ఆమె వివాహం పూర్తిఅయినట్లు భావింపబడదు.

పిల్లపుట్టేవరకు పెళ్లిచట్టసమ్మతంకాదు

పెరుగ్వేలోని భాగాలలో నివసించే లెంగ్వా ఇండియన్లలో పెళ్లి జరిగినమొదట అనోన్యమైన సమ్మతిమీద భావపడుతుంది గనుక వధూవరులు ఇద్దరూ ఒకచోటనే కాపురం వుంటారు, అదేశపు న్యాయప్రకారం ఒకపిల్ల పుట్టేవరకు ఆపెళ్లి చట్టసమ్మతంకాదు. కొంతకాలం లోపుగా వాళ్లకు పిల్లలుపుట్టకపోతే వారు ఒకరిని పోవచ్చు. కాని ఓపిల్ల పుట్టినట్టయితేమాత్రం వారు విడిపోవటానికి ఎంతమాత్రం వీలులేదు. జన్మాంతరందాకా వారు భార్యాభర్తలుగా వుండిపోవలసిందే. పుట్టినపిల్ల చచ్చిపోయినప్పటికీ, ఆపిల్లను చంపినప్పటికీ ఆవివాహం విచ్ఛిన్నం చేసుకోటానికి వీలులేనిది అవుతుంది.

పిల్లపుట్టేవరకు అల్లుడు అత్తవారింట్లోనే

సెంట్రల్ ప్రదేశాల్లో నివసించే బొరోరా జాతులలో మగవారు ఆతనికి ఓపిల్లనో, పిల్లవాడో పుట్టేవరకు అత్తవారింటిలోనే వుండిపోతాడు. ఒకపిల్ల పుట్టినంతోనే ఆతడు కుటుంబీకుడు అవుతాడు. కాబట్టి పిదప ఆయుల్కటకాని సెటిల్మెంట్లో కాపరం పెడతాడు.

పిల్లపుట్టినతరువాతే మగనితో కాపరం

కెనెడియన్ జాతుల్లో పెళ్లయిన మగవాడు అతనిభార్య సంతానవంతురాలు అయ్యేవరకు ఆమెమీద భ్యాసపోయినప్పుడల్లా అత్తవారింటికి వెళ్లవలసిందే అంటే సంతానవంతురాలు అయ్యేదాకా ఆమె పుట్టింటిలోనే వుండిపోతుందన్నమాట. సంతానవంతురాలు అయినతరువాతనే ఆమె అతనితో అయినవివాహం న్యాయసమ్మతమై ఆమె అతనియింటికి వెళ్లి అతనితో కాపురం చేయడానికి అర్హురాలు వుతుంది.

పిల్లనుపుట్టించి భార్యను తీసుకువెళ్లాలి

ఆలియూట్ జాతుల్లో వధువు కొంతవివాహ మితకాలం తల్లిదండ్రులతోనే వుంటుంది, వరుడువచ్చి స్వేచ్ఛగా ఆమె సహచర్యాన్ని అనుభవిస్తూ వుండవచ్చు. నియమితకాలం గడచేవరకు మాత్రం ఆమెను తనయూరు తీసుకపోవడానికి అతనికి స్వాతంత్ర్యంలేదు. కాని ఆ నియమితకాలం గడవకముందే ఆమెకు ఒకపిల్ల పుట్టినట్లయితే అతనికి వెంటనే ఆమెనుతన ఇంటికి తీసుకుపోవడానికి హక్కు యేర్పడుతుంది. అనగా ఆయింటికి వివాహం పూర్తి అవుతుందన్నమాట.

అట్కిన్‌ఆలియూట్ జాతిలో పెళ్లికొడుకు పెళ్లానికి పిల్లపుట్టించేవరకు ఆమెకుతాను ఇవ్వవలసిన ఓలిధనాన్ని ఇవ్వడు. ఓలిధనం ఇచ్చేదాకా పెళ్లి ఖరారైందనుకోడానికి వీలులేదు.

పిల్లపుట్టకపోతే పెళ్ళిరద్దే

ఫార్మోసాలోని కాలిపేలడ్లో వివాహవిష...

(ఇంకా వేరే చూడుడు)

నావిక యెడంబడిక యుల్లంఘనము

అన్య ప్రభుత్వముల అవాధ క్రియాస్వాతంత్ర్యమునకు నిశ్చయించుట

భావి విషయములగూర్చి యీడన్ గారు బలుకుట

అండన్, ఫిబ్ర ౧౧

జపాను నావికానిర్మాణ కాంక్షగురించి హౌసాఆఫ్ కామన్సునందు శ్రీప్రభుత్వమందలి విదేశకార్యదర్శులగు ఆంథోనియీడన్ గారిని సభ్యులు ప్రశ్నించ ఫలాను, సంయుక్త రాష్ట్ర ప్రభుత్వ, బ్రిటిషు ప్రభుత్వము వారలు పరస్పర యుద్దేశ ప్రకటనను అంగీకరించినటులను, ఆ యా ప్రభుత్వములవారు టోక్యోయందలి తమ తమ ప్రతినిధులకు జపాను ప్రభుత్వమునుండి సంపూర్ణవిశ్వాసము బడయవలయునవియు, జపానువారు ౧౯౩౬ సం॥ పు లండన్ నేవల్ ట్రీటికి ప్రతికూలముగా నావికనిర్మాణ మారంభించబడలేదని స్పష్టపరచుటకు తెలుపబడినటుల సమాధానమొసగిరి.

జపానువారు ప్రాతినిధ్యముకై జర్మని, ఫ్రాన్సు ప్రభుత్వములకు తెలుపబడినదనియు జపానువారి ప్రత్యుత్తరముపై పరిస్థితులు చక్కగా పరిష్కరింపబడునవియు తెలిపిరి.

ఏడ్మిరల్, అల్బూరా రోడ్సు మొదలు మంచబడినవిషయమునుగురించి విదేశాంగ కార్యదర్శులగు ఆంథోనీయీడన్ గారు హౌసాఆఫ్ కామన్సునందు వివరించుచు ప్రతిప్రభుత్వము వారికి బ్రిటిషు ప్రభుత్వమువారు వర్తకనావల సంరక్షణకై కట్టుదిట్టము లేర్పరచుటకు విశదపరచబడినవని తెలిపిరి.

స్పెయిన్ ప్రభుత్వమునకు, సలమాంకా అధికారులకు ...

కాలమాన నివేదిక

(౧౩ ఫిబ్రవరితో అంతమగు వారమునందు నాంద్రమునందలి కాలమాన వివరములు)

...

పైరులు: పంటలు

...

ఆంధ్ర యువతీమండలి

శ్రీ శివశంకరశాస్త్రిగారి
ఉపన్యాసము

(గోలకొండవిలేఖరి)

హైదరాబాదు ఫిబ్రవరి ౭

అఖిలాంధ్రకథకుల సమ్మేళనాధ్యక్షులుగా వచ్చిన శ్రీ శివశంకరశాస్త్రిగారు ఆంధ్ర యువతీమండలి యాజమాన్యమున ౬-౨-౩౮ ఆదివారం నాడు శ్రీ కృష్ణదేవరాయాంధ్రభాషానిలయ మందిరంలో ఆధునిక వాఙ్మయములోని స్త్రీనిగూర్చి ఉపన్యసించుచు నిటుల సెలవిచ్చిరి:

"ఆధునిక కాలములో కథకులు కొందరు ముఖ్యముగా "నవ్యలరాణి" "వినోదిని"వంటి హాస్యపత్రికలలో స్త్రీలకు అవమానం కలిగించే వాటిలు వ్రాస్తుంటారు. నేను ఇప్పుడు వానిని చదవడమే మానివేశాను, అటువంటివారలు చూచినప్పుడు మీరుకూడ తమ సంపాదకులను మీ అసమ్మతిని చూపిస్తూ వ్రాసేరెండల బహుశా తగ్గిపోవచ్చును.

ఈకథకులను విడిచిపెడితే కవులలో స్త్రీలని కేవలము భోగ్యవస్తువులుగా మాత్రమే అపహ్యాంగా వర్ణించినమాట నిజమే. అయితే ...

పుష్టికరాహార సమస్య

డాక్టర్ అయ్యంగార్ గారి
అభిప్రాయములు

...

The only Leading National *Bi-weekly* of the Andhra Provinces.

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

GOLKONDA
The only out-standing effective medium for the ventilation of views and grievances of 70,00,000 Andhras of the Premier State

Volume 12 | HYDERABAD - DECCAN | Number 79

Monday 14 th February 1938

ఆర్యవైశ్య మహాసభ

ఉప్పల గౌరీశంకరగుప్త గారు ప్రారంభించుట.

హైదరాబాదు, ఫిబ్రవరి ౧౨

నేడు ఉదయము ౧౦ గంటలకు కాచిగూడ ... ప్రత్యేక సుందరముగ ... నిజాంరాష్ట్ర ప్రథమార్య వైశ్యమహాసభ మహాసభా వేదికపైన వేదప్రార్థనతో ప్రారంభమైనది. వందేమాతర గీతము, మహాసభా ప్రార్థనా గీతములు వివిధ ప్రముఖులచే చదువబడిన పిమ్మట ఆహ్వానసంఘాధ్యక్షులగు శ్రీ తెలుకుంట్ల వేంకటేశ్వరరావుగారు వివిధ జిల్లాలనుండి, ఆంధ్రదేశమునందలి వివిధ పట్టణములనుండి విచ్చేసిన ప్రముఖులకు స్వాగతమిచ్చుచు ఉపన్యసించిరి. ఆహ్వానసంఘాధ్యక్షులు ఉపన్యాసము ముగించుచు శ్రీ ... పెంటయ్యగారిని అధ్యక్షపదవిని స్వీకరించుటకై కోరిరి.

అధ్యక్షులు తమపదవిని స్వీకరించి శ్రీ ఉప్పల గౌరీశంకర గుప్తగారిని మహాసభా ప్రారంభోత్సవము గావింప ఆదేశించిరి. శ్రీ గుప్తగారు మహాసభను ప్రారంభించుచు ప్రస్తుతము నిజాంరాష్ట్రమునందు గల ఆర్యవైశ్యుల విద్యా ... వివరముగా చర్చించి...

... అనాధ శరణాలయములను, దుర్భరత కలయునవియును, అతి బాల్య వివాహములు, వృద్ధవివాహములు మాన్పించవలయునవియు, కన్యా, వరశుల్కములను ...

శ్రీ వేలూరి వీరభద్రయ్యగారు, కోశాధిపతి

హైదరాబాదు రాజ్యాంగ సంస్కరణలు

ఆంగ్లో-ఇండియనుల కోరికలు

సంస్కరణల కమిటీ ... (శాసనసభ, ఓటు హక్కు, ఎన్నికల పద్ధతి, ప్రాతినిధ్య హక్కులు, శాసనసభ విధులు)

కెరువల్ వద్ద విద్రోహులు ముందుకువచ్చుట

విద్రోహుల జయము

మతోత్సవ నియమావళి ఉల్లంఘన

నిజామాబాదు ఆర్యసామాజికులపై అభియోగము

అంతట శాంతము

గాంధిమహాత్ముడు కాంగ్రెసు ప్రతినిధికాడు, సభ్యుడుకాడు

దీని రహస్యమేమి!

హరిపురము ఫిబ్రవరి ౧౧

"నేను కాంగ్రెసులో లేను. నేను ప్రతినిధినికాను, సాధారణసభ్యుడను కాను. కాని దీనికి రహస్యమొకటియున్నది. అయినను నేను కాంగ్రెసు వెలుపలనుండియే కాంగ్రెసుకు మంచి సేవచేయగలననియు, భగవంతుడు నాకు శక్తి ఇచ్చునంతకాలము సేవాపనిని చేయగలననియు నమ్ముచున్నాను." అని గాంధిమహాత్ముడు నేడు సాయంకాలము పారిశుద్ధ్యమును సంరక్షించు వాలంటీర్లను భంగీలపనిని శ్రద్ధతో చేయవలెనని వారిని ప్రబోధించు సందర్భమున చెప్పిరి.

మహాత్ముడు సర్దార్ వల్లభాయి పటేలుగారితో కలిసి పారిశుద్ధ్యముల ఏర్పాట్లనన్నిటిని పర్యవేక్షించెను. "మీపని రాష్ట్రపతి బోసుగారియొక్కగాని జవహర్లాలుగారియొక్కగాని పనికంటె హీనమని తలచకుడు. ఎంతమాత్రము నీచము కాదు. వారలు చేయువని సేవ, మీరు చేయుచు సేవయు, మీపని ఎక్కువ విలువగలిగినదని నాయుద్దేశము." అని మహాత్ముడు ... ఉపన్యసించుచు, ... సంతృప్తికరముగ లేనిచో, తాను ప్రతినిధి కానందుకల్లను ... ఎట్టి ఆక్షేపణగాని ... హెచ్చరించిరి.

గాంధిమహాత్ముడు బలహీనుడుగనున్నను, చాల ఉత్సాహముతో నుండెను. వారి ఆరోగ్యము సరిగా నున్నచో వారు హరిపురమందు ...

ఉంగరములో దూరిపోవు కొలువు

ఆఖిలభారతగ్రామపరిశ్రమ ప్రదర్శనము

గాంధిమహాత్ముని చే ప్రారంభోత్సవము

నూతన కాంగ్రెసు అధ్యక్షుడు హరిపురము బయలుదేరుట

గోక్షీరముల నెక్కువగా త్రాగుడు

కసాయివారినుండి గోవధను మాన్పించుడు

గాంధిమహాత్ముని ప్రబోధము

హరిపురము ఫిబ్రవరి ౧౨

అఖండస్వాగతము

బొంబాయిలో స్వాగతము

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad, Editor K Balakrishna Reddy